

కార్పొరేషన్: 15వ డివిజన్‌లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



విద్యానగర్: శ్రీరాంనగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మాధవీకృష్ణగౌడ్



కరీంనగర్ రూరల్: ఇరుకుల్లలో రైతుకు మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు



కరీంనగర్ రూరల్: దుర్శేడ్‌లోని ఓ హోటల్‌లో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

# మ్యానిఫెస్టో చూపిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ

- గంగులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

కార్పొరేషన్, నవంబర్ 16: కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ నగరంలోని వివిధ డివిజన్లలో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నాయి. గురువారం ఉదయం నగరంలోని పలు డివిజన్లలో ఆయా కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక 24వ డివిజన్‌లోని శివాజీనగర్‌లో మంత్రి గంగుల కుటుంబసభ్యులు ఇంటింటా ప్రచారం సాగించారు. నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మంత్రి గంగుల సతీమణి రజిత, కుటుంబసభ్యులు శారద, గీత, సునీత, బీఆర్ఎస్ మహిళ నాయకురాలు కల్పన, కార్పొరేటర్ కుర్ర తిరుపతి, నాయకులు సయ్యద్ నయీం పాల్గొన్నారు. అలాగే నగరంలోని 15, 18, 19, 59, 33, 22 తదితర డివిజన్లలో నాయకులు ఇంటింటా ప్రచారం సాగించారు. కాలనీల్లో అన్ని ప్రాంతాల్లోనూ సీసీ రోడ్ల నిర్మాణంతో పాటుగా, తాగు నీటి సరఫరా, డ్రైనేజీలను గంగుల అభివృద్ధి చేశారని ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గంగులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కట్ట సత్తయ్య, వోడ్నాల రాజు, రాజు, అజయ్, సంజయ్, శ్రీనివాస్, సతీశ్, నరేందర్, అనిల్ పాల్గొన్నారు.



కార్పొరేషన్: 24వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి గంగుల సతీమణి రజిత

విద్యానగర్, నవంబర్ 16: కరీంనగర్ ఎమ్మెల్యేగా నాల్గవసారి గంగుల కమలాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని 18వ డివిజన్ కార్పొరేటర్ మాధవీకృష్ణాగౌడ్ 36,37, 38, బూత్‌లలోని టీచర్స్ కాలనీ, రాజిరెడ్డికాలనీ, శ్రీరాం నగర్ కాలనీలో గురువారం ప్రచారం నిర్వహించారు.



కొత్తపల్లి: బొట్టు పెడుతూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కరీంనగర్ రూరల్, నవంబర్ 16: కరీంనగర్ మండలంలోని ఎలభోతారం, ఇరుకుల్ల, నగునూర్, జూబ్లినగర్, చెర్లభూత్కూర్. చేగుర్తి, దుర్శేడ్, నల్లగుంటపల్లి, దుబ్బపల్లి, చామనపల్లి, బహద్దుర్‌ఖాన్‌పేట లో బీఆర్ఎస్ నాయకులు బూత్‌ల వారీగా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గంగుల కమలాకర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రచారంలో కో-ఆప్షన్ మండల సభ్యుడు సర్వర్‌పాషా, బలుసుల శంకరయ్య, బుర్ర రమేశ్, మహ్మద్, వీనవంక రమేశ్, సంపత్, సతీశ్, నాయకులు చల్ల లింగారెడ్డి, వొల్లల సుదర్శన్‌రెడ్డి, గౌతంరెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, లక్ష్మారెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షుడు నెరెళ్ల శ్రీనివాస్, దుర్శేడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరామోజు తిరుపతి, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, రాజ్‌కమల్, కుమార్, గొల్లి సంతోష్, మహేశ్, చెర్లభూత్కూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూర శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ డబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, ఆకుల కిరణ్, అజయ్, పుదారి మహేశ్, గాజుల హరికృష్ణ, అంజయ్య, భూతం రవీందర్, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజకుమార్, తాడిచెర్ల రాజు, నెరెళ్ల మహేశ్, సిరిగిరి రమేశ్, పబ్బతి రంగారెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లి, నవంబర్ 16: మండల కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో ప్రతి రోజూ వార్డుల పర్యటన చేపడుతున్నారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రగతిని ఓటర్ల కండ్ల ముందుంచుతున్నారు. 56వ బూత్‌లో చింతల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేస్తూ, కారు గుర్తుకే ఓటేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు స్థానిక కౌన్సిలర్ గుణాల విజయరమేశ్‌తో కలిసి వార్డంతా కలియతిరిగి సీఎం కేసీఆర్ బహిరంగ సభకు రావాలంటూ బొట్టు పెట్టి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్ నాయకులకు పరామర్శ

కార్పొరేషన్, నవంబర్ 16: నగరంలోని 42వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ మేచినేని వనజ మామ, బీఆర్ఎస్ నాయకుడు మేచినేని అశోక్‌రావు తండ్రి నారాయణరావు గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇటీవల మృతి చెందిన మాజీ కార్పొరేటర్ ఏవీ రమణ తల్లి ఆండాలు చిత్రపటం వద్ద పువ్వులు ఉంచి నివాళులర్పించారు. గురువారం రమణ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.



నారాయణరావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



ఏవీ రమణ తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



గంగుల కమలాకర్ నివాసంలో ఆయనకు మద్దతు ప్రకటిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## గంగులకు బీసీ సంఘం నాయకుల మద్దతు

తెలంగాణచౌక్, నవంబర్16: బీఆర్ఎస్ హయాంలోనే వెనుకబడిన తరగతుల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ పేర్కొన్నారు. గురువారం మంత్రి గంగుల కమలాకర్‌ను నగరంలోని ఆయన నివాసంలో కలిసి సంఘం తరపున లిఖిత పూర్వకంగా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా బొల్లం లింగమూర్తి పటేల్ మాట్లాడారు. గత ప్రభుత్వాలు బీసీలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. బీజేపీ, కాంగ్రెస్ బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. ఏనాడు బీసీల గురించి ఆలోచన చేయని బీజేపీ, బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామంటే నమ్మే పరిస్థితుల్లో బీసీలు లేరని స్పష్టం చేశారు. బీసీ బిడ్డగా చెప్పుకునే ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటి వరకు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. కరీంనగరాన్ని కలలో కూడ ఊహించని విధంగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి గంగుల కమలాకర్‌కే దక్కిందన్నారు. నిత్యం ప్రజల కోసం ఆలోచించే నాయకుడు గంగుల కమలాకర్ గెలుపు కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరపున నియోజకవర్గమంతా విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు రమేశ్, అశ్విన్, అజయ్, ఆంజనేయులు, రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### మంత్రి గంగులకు వివిధ సంఘాల మద్దతు



మంత్రి గంగులను సన్మానిస్తున్న బొమ్మకల్ కురుమ సంఘం నాయకులు

కార్పొరేషన్, నవంబర్ 16: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌కు నియోజకవర్గంలో వివిధ కుల సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. గురువారం మంత్రి నివాసంలో మంత్రి గంగుల కమలాకర్‌ను కలుసుకొని వారి తమ మద్దతు ప్రకటించారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు గురువారం మంత్రి కమలాకర్‌ను కలుసుకొని తమ మద్దతు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గంగులను గెలిపించుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన మంత్రికి తాము అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఐలయ్య, మహేందర్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## 120 కేసులు.. 200 మంది బైండోవర్

రాంనగర్, నవంబర్ 16: ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు ఈఎస్ శ్రీనివాస్, సీఐ తిరుమలత ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ సందర్భంగా అక్టోబర్ నుంచి గురువారం వరకు 120 కేసులు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో కొన్ని వాహనాలను సీజ్ చేయడంతో పాటు 200 మందికి పైగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. కరీంనగర్ (రూరల్), రామడుగు మండలాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, కరీంనగర్ రూరల్ స్టేషన్ టీం రెండు బైక్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు.

## హైరిస్క్ కేసులను గుర్తించి వైద్యం అందించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లలితాదేవి

విద్యానగర్, నవంబర్ 16: గర్భిణి అని నిర్ధారణ కాగానే పరీక్షలు చేసి హైరిస్క్‌గా ఉంటే వెంటనే చికిత్సను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ లలితాదేవి వైద్యులకు సూచించారు. గురువారం తన చాంబర్‌లో మాతా శిశు ఆరోగ్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి రక్తహీనత 11 గ్రాముల కంటే తక్కువగా ఉంటే, రక్తహీనత నివారణ కోసం మాత్రలు, పోషకాహారం అందించి, గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. కాన్పులను సమీప ప్రభుత్వ దవాఖానలో అయ్యే విధంగా ప్రణాళిక చేసుకోవాలన్నారు. కాన్పు అయిన వెంటనే తల్లి పాలు పట్టించడం, వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడంతో శిశువులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమావేశంలో వైద్యులు మంజుల, సుజాత, జవేరియా, డెమో రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.